# ముత్యాలు నీళ్ళోసుకుంది

'సత్యవాడ సోదరీమణులు'



ముత్యాలు నీళ్ళోసుకుంది ఆ మాటకు దాని మనస్సు ఆనందంతో ఉరకలు వేయడంలేదు. తల్లిని కాబోతున్నానన్న ఆనందంలేదు. అమ్మా! అని పిలిచే చిన్నారి పాపాయి రాబోతోందని పరవశించి పోవటంలేదు. దాని మనసును కలిచివేసే ఏదో సంఘటన పదేపదే దాని మనసులో మెదులుతోంది. హృదయంలోని ఆవేదన కన్నీటి రూపంగా జాలువారుతోంది. గుడిసెలో ఓ మూలగా కూర్చొని వెక్కి వెక్కి ఏడుస్తోంది ముత్యాలు. తనకి ఎందుకు మళ్ళీ బిడ్డ. తనకసలు ఏ ఆనందం ఉందని జీవితంలో ఏ సుఖాన్నైనా అనుభవించిందా తను. మొదటిసారి నీళ్ళోసుకున్నప్పుడు తనూ అందరిలాగే ఎంతో మురిసిపోయింది. పుట్టేది ఆడపిల్లైతే బాగుంటుందా? మగపిల్లాడైతే బాగుంటుందా? తన పోలికలు వస్తాయా? లేకపోతే మావలా వుంటాడా? ఇలా ఎన్నెన్నో ఆలోచనలు. కాని ఇప్పుడా ఆనందం ముత్యాలుకి లేదు. దానికి యిలాటి అందమయిన ఊహాలు రావటంలేదు. పాత జ్ఞాపకాలు దాని మనస్సుకు ముళ్ళులా నాటుకుంటున్నాయి. అలాగే ఎంతోసేపు కూర్చుండిపోయింది. చీకటి పడిన సంగతే గమనించని ముత్యాలు దీపం కూడా వెలిగించుకోలేదు. స్థాణువులా వుండిపోయింది.

ఏటే ముత్యాలు అట్టా కూర్చున్నావు. కిరసనూని అయిపోయినాదటే. దీపంకూడా ముట్టించనేదు. ఆలోచనలతో బరువెక్కిన ముత్యాలు భర్త మాటలు వినిపించుకోలేకపోయింది. రత్తయ్య భార్యకు దగ్గరగా వచ్చాడు. "ఏటే! ముత్యాలు ఏడుత్తున్నావు. ముత్యాలు ముఖం తన వైపుకు తిప్పుకున్నాడు. ఎంతోసేపటి నుంచి ఏడుస్తున్నట్టుగా ముత్యాలు కళ్ళు, ముఖం ఎరుపెక్కిపోయింది. రత్తయ్యను చూడగానే తన దుఃఖాన్ని ఆపుకోలేకపోయింది. వెక్కి వెక్కి ఏడ్చేసింది. రత్తయ్యకు ఏమీ అర్థం కావటంలేదు. 'ఇదేటే ముత్యాలు నువ్వేడిత్తే నే చూడనేనే. ఏడకే ముత్యాలు' ముత్యాలు కళ్ళు తుడుస్తూ అనునయించాడు రత్తయ్య. అతని ఓదార్పుకు ఊరట కలిగింది. కొద్ది సేపటి తరువాత "అసలు ఏమైందే ముత్యాలు. ఎందుకు బాధ పడుతున్నావే?" దాని ముఖంలోకి చూస్తూ అడిగాడు రత్తయ్య. ముత్యాలు ఏమీ మాట్లాడలేదు. ఎందుకో ముత్యాలు ఏడుస్తోంది. చంటిది యాద కొచ్చిందో ఏమో ముత్యాలు ఏడిస్తే తను చూడలేడు

ముత్యాలును మరపించాలని పరుగెత్తి కెళ్ళి టీ తీసుకు వచ్చాడు. రత్తయ్య వచ్చేసరికి దీపం వెలిగింది ఇల్లు ఊడుస్తోంది ముత్యాలు. టీ ఇదుగోనే ముత్యాలు గ్లాసు అందించాడు. "నువ్వు తాగు మావా" అంటూ మరో గ్లాసులో సగం టీపోసి అందించింది. 'టీ త్రాగుతూ సంటిది యాద కొచ్చిందా ఏటే ముత్యాలు' అన్నాడు. రత్తయ్య అలా అనేసరికి ముత్యాలుకు మళ్ళీ దుఃఖం వచ్చేసింది. ఏడుస్తూనే చెప్పింది "పోయిన సంటిదియాదకొచ్చిబాధపడలేదు మావా" మళ్ళీ మన గుడిసెలోకి సంటిదో. సంటాడో రాబోతున్నారు." రత్తయ్య ఎగిరి గంతేశాడు. ఇంతమంచి మాట చెప్పటానికి ఏడుత్తావటే పిచ్చిమాలోకమా! అంటూ ముత్యాలు భుజాలు పట్టుకొని ఊపేశాడు రత్తయ్య. ముత్యాలు ముఖం కోపంతో ఎర్రపడింది "సాన్నే సంబరం ఈ సరదా సంబరం ఎంత సేపు. నీకు సుక్కేసుకుంటే ఇల్లు. ఆలి, పిల్లలు తలపుకు వత్తారా ఏటి

*వ్యసనపరులకి కుడి ఎడమైతే పొరపాటు లేదోయ్!*

మావ. సంటిది ఎట్టా పోయిందో గుర్తు సేసుకో మావా. అంటూ విసురుగా వెళ్ళిపోయింది.

ముత్యాలు ఉసూరుమంటూ వంట చేస్తోంది. రత్తయ్య అరుగుమీద కూర్చుని చుట్ట వెలిగించాడు. అతని మనస్సు భారంగా వుంది. ముత్యాలు అన్నమాటే మళ్ళీ మళ్ళీ వినిపిస్తోంది. తను నిద్రలేవగానే కాళ్ళు, చేతులు విసిరి విసిరి బోసి నవ్వులతో పలకరించే చిట్టి ఏది? తన గుండెల మీద కూర్చుని జుట్టుపీకుతూ అర్థంకాని భాషలో ఏవేవో ఊసులు చెప్పే చిట్టి యిప్పుడు ఎక్కడుంది. రిక్షా బేరాలు చూసుకొని అలసిపోయి యింటికి రాగానే ముద్దులతో తన అలసట అంతా మరపించే చిట్టి ఇప్పుడేమైపోయింది. ముత్యాలు చెప్పినట్టుగా నిజంగానే మందుమత్తులో పడి తన చిట్టని మట్టిపాలు చేశాడు. చిట్టి తలపుకు

## చిట్టిబాబుకోసం ముఖారిలో పదం

అపరాధ మేదేని చేశాన అయ్యలూ
విపరీతమేకద మనకీ విడి విడి శయ్యలు
అపురూపమైన మన అనురాగ మిటులైన
అయ్యెయో నా ఎడద అగునుకద వ్రయ్యలూ ॥అ॥

తొలిరేయి మధురిమలు చిలికేవు ప్రతిరేయి
తులలేని కోరికలు త్రుంచావు ఈ రేయి
కలహించి తొలగితే కాక రేగేనురా
కలనైన కావించు కందర్ప చర్యలూ ॥అ॥

నిన్ను కాదని నేను నిముస మోర్వగలేను
నన్ను కాదని నీవు కన్ను చాటవలేవు
నిన్నని మగసిరి చిన్నబోయినదని
ఉన్న మాటనగానె ఉలుకా రాయలు ॥అ॥

— ఆరుద్ర

రాగానే రత్తయ్య కళ్ళల్లో నీళ్ళుతిరిగాయి. వెలుగుతున్న చుట్ట ఆర్పేశాడు.

ఆ రోజు ఎప్పుడూ లాగే బాగా తాగి అర్థరాత్రి గుడిసెచేరుకున్నాడు రత్తయ్య. ఎంత రాత్రయినా చిట్టిని ముద్దుపెట్టుకునే అలవాటుంది రత్తయ్యకు. "మావ దానిని ముద్దెట్టుకోకు ఆ పాడు వాసనకది ఉక్కిరి బిక్కిరి అయిపోతది." అంటూ కసురుకునేది ముత్యాలు. 'అట్టాగేనే సిట్టికోసం నేను తాగుడే మానేత్తానే' అనేవాడు మత్తులోనే రత్తయ్య. చిట్టికోసం తాగుడేమానేయలేదు కాని, తాగుడుకే చిట్టిని బలిచేశాడు. ఎప్పటిలాగే ఆ రోజు కూడా చిట్టిని ముద్దుపెట్టుకోబోయాడు. ఆగు మావ. రత్తయ్య చెయ్యిపట్టుకొని పక్కగా తీసుకొచ్చేసింది. 'ఈ యేలకూడా నీ పాడు నోటితో దాన్ని ముద్దెట్టుకోకు. దాని ఒల్లు జ్వరంతో కాలిపోతోంది. పాలసుక్క పోసినా తాగనేకపోతాంది.'

"అదేటే సిట్టికి జొరవటె" అంటూ సిట్టి దగ్గరకు వెళ్ళి చెయ్యవేశాడు. అంతలోనే మత్తు మరింతగా ముంచుకొచ్చేసింది. వెళ్ళి చాపమీద వాలిపోయాడు. "పొద్దున్నే నువు బేరానికి ఎల్లేటప్పుడు సెప్పానుగా మావ. దానికి జొరంగా వుందని డాక్టరు దగ్గరకు వెళ్ళి మందట్టుకు రమ్మని." ముత్యాలు మాట వినపడనేలేదు రత్తయ్యకి. మరి తాగుడు ప్రభావం అంత గొప్పది. మనిషిని మనిషిగా బ్రతకనివ్వదు. మత్తులో తేలేవాళ్ళకు మనసులు, మమతలు యివి ఏవీ గుర్తుండవు.

మావ! సిట్టికి యింకా జొరం తగ్గలేదు. సేతిలో పైసానేదు. రెండు మూడు బేరాలు చూసుకొని వచ్చెయ్యి. సిట్టిని టౌన్ ఆసపత్రికి తీసికెళ్ళి పెద్ద డాటరమ్మకు సూపిద్దాం. ఎందుకో నాకు భయంగా వుంది మావ. నువ్వు బేగొచ్చెయ్." రిక్షా బేరాలకు బయలుదేరుతున్న రత్తయ్యకు మరీమరీ చెప్పింది.

రత్తయ్యకు ఆ రోజు పగలంతా ఒక్క బేరం కూడా తగలలేదు. పైసలు లేనిదే యింటికి వెళ్ళి ఏంలాభం అందుకే నాలుగైదు బేరాలు దొరికేవరకు వెళ్ళదలుచుకోలేదు రత్తయ్య. చీకటి పడేవేళకు అయిదారు రూపాయలు మాత్రమే సంపాదించగలిగాడు. ఇంటి ముఖం పట్టిన రత్తయ్యకు వీరయ్య, సూరయ్య దారిలో ఎదురయ్యారు. "ఏటి రత్తయ్యా? అట్టాగున్నావేం? సుక్కేసినట్టు లేదురా మన రత్తిగాడు. అవునవునురోయ్ అందుకే వుసారు నేదు మనోడికి." వారిద్దరి సంభాషణ ఆపేస్తూ అన్నాడు. 'సంటిదానికి బాగోనేదురా యింటికి పోయి డాక్టరమ్మకి చూపించాల.' 'బాగుందిరా అయితే సుక్కేసుకోవా?' రత్తయ్యమాట పూరి కాకుండానే వాళ్ళే అందుకున్నారు. "ఏటోనురా నా పాణం అంతా సిట్టిమీదే ఉంది. ఈయాల మందూ లేదు, గిందూలేదు ఇంటికి వెళ్ళిపోతా." రత్తయ్య మాటకు అతని నేస్తగాళ్ళు ఇద్దరూ పగలబడి నవ్వారు.

"మన పానాలు మందుసుట్టూ తిరుగుతాయిరోయి సిట్టీ నేదూ గిట్టీ నేదూ ఆ విషయం నీ పెళ్ళాం సూసుకుంటుంది. నడు." అంటూ బలవంతంగా రత్తయ్యను సారాయి దుకాణంవైపు లాక్కెళ్ళిపోయారు. క్షణాలమీద జేబులు ఖాళీ చేసుకుని సారాయితో పొట్ట నింపేసుకున్నాడు రత్తయ్య. మద్యం మత్తులో చిట్టిని మరచిపోవడం అంత కష్టంకాలేదు రత్తయ్యకు. ఆ రాత్రి


రు. 7000/- విలువగల నగదు & బహుమతులు గెలవండి! ఎంట్రి ఫీజు లేదు

సహాయము కొరకు మొత్తం 42

| | | | |
|---|---|---|---|
| 3 | 18 | 15 | 6 |
| 13 | 8 | 9 | 12 |
| 10 | 11 | 14 | 7 |
| 16 | 5 | 4 | 17 |

మొదటిబహుమతి : టెలివిజన్, రాజదూత్ మోటార్ సైకిల్ లేక 3000/- నగదు; కన్సొలేషన్ బహుమతులు : అమెరికన్ డిజైన్ చీరలు లేక జపాన్ మోడల్ ఆల్‌వరల్డ్ ట్రాన్సిస్టర్ లేక అమెరికన్ డిజైన్ జార్జెట్ శారీ సగం ధరపై. ఇతర వాటితో వేరుగా వున్న సొల్యూషనుకు మొదటి బహుమతి. అదేవిధంగా వున్న సొల్యూషనుకు కన్సొలేషన్ బహుమతి వుండును. ఇది అమ్మకం అభివృద్ధి పథకం. ప్రమోటర్ల తీర్మానము ఖాయమైనది మరియు చట్టబద్ధమైనది.

తెల్లకాగితముపై పదహారు ఖాళీ గడులను తయారుచేసి 4 (నాలుగు) నుంచి 19 (పందొమ్మిది) వరకుగల అంకెలను ఒకేసారి ఉపయోగించి నిలువుగా, అడ్డముగా, అయిమూలగా ఎటు కూడినా మొత్తం 46 (నలభై ఆరు) వచ్చునట్లు అమర్చాలి. ఫలితాలు ప్రకటించిన వెంటనే బహుమతి గెలిచినవారు ఆయా బహుమతులకు పోస్టేజి, ప్యాకింగ్, ఫీజులు డిపాజిట్టు చేయుటకు తెలియపర్చబడును. బహుమతులు గెలుపొందినట్లు పంపు ఉత్తరంలో తెలియపర్చబడిన పద్ధతికి లోబడి బహుమతులు పంచబడును. ఒక కుటుంబము ఒక ఎంట్రీ మాత్రమే పంపాలి. జ్యూరిస్ డిక్షన్ ఢిల్లీలోనే. మొదటిగా చేరిన ఎంట్రీకి స్పెషల్ బహుమతిగా రు. 101/-లు నగదు ఇవ్వబడును. ఎంట్రీలు 20 రోజులలోగా తప్పనిసరిగా మాకు చేరాలి.

DIAMOND SALES (WAJ) Hamayunpur, New Delhi-16

గుడిసెకే పోనివ్వలేదు అతని నేస్తగాళ్ళు.

బాగా తెల్లారిన తరువాత మైకం వదిలిన రత్తయ్యకు పాపం కూతురు గుర్తుకు వచ్చింది. రాత్రి తను చేసిన పనికి సిగ్గు పడుతూ తనను తనే తిటుకుంటూ జేబు తడుపుకున్నాడు. ఐదు రూపాయలకు ఐదు పైసలు మాత్రమే అతని జేబులో మిగిలాయి? ఐదు పైసలతో పసిదానికి మందు యిప్పించలేడని అతనికి మాత్రం తెలియదా? ముత్యాలుకి తన పాపిష్టిముఖం ఎలా చూపించడం? యజమాని దగ్గరకు పరుగెత్తి రిక్షా తీసుకొని బేరాలకు బయలుదేరాడు. వరుసగా బేరాలు తగులుతుంటే ఎంతో సంతోషించాడు. టీ కూడా తాగకుండా చిట్టికోసం డబ్బంతా పోగుచేసి త్వరగా గుడిసె చేరుకున్నాడు. తన చిట్టికి జ్వరం తగ్గించాలని తెచ్చిన డబ్బు దాన్ని మట్టిలో కలిపేయడానికి ఖర్చు చెయ్యవలసి వచ్చింది రత్తయ్యకు. తన పాడు అలవాటుకి తన ప్రాణానికి ప్రాణమయిన చిట్టి బలైపోయింది. "నీ యెదవ అలవాటు నా చిట్టిని సంపేసిందిరో మావా" అంటూ భోరున ఏడ్చింది ముత్యాలు మళ్ళీ.

ముత్యాలు ఈ రోజు అలాగే ఏడుస్తోంది. పుట్టే మరో చిట్టికూడా తన తాగుడికి బలైపోదని ఎలా అనుకోగలదు ముత్యాలు. ఈ ఆలోచన రాగానే రత్తయ్య నిలువునా కంపించిపోయాడు. తన బిడ్డహాయిగా బ్రతకాలంటే తను తాగుడు మానేయాలి. ఇక సచ్చినా తాగుడు జోలికి పోకూడదు. తనలో తనే గట్టిగా తీర్మానించుకున్నాడు రత్తయ్య. గుడిసెలోకి నడిచాడు.

ముత్యాలు ఇంకా దిగులుగానే కూర్చునిఉంది. ఏవే ముత్యాలు మరీ పిచ్చిదానిలా అయిపోయావు. మనకి మానిక్యంలాంటి బిడ్డ పుడతాదే. చిట్టిని మరిపిస్తాదే. "సాల్లే నీ మాటలు.సారాయి దుకాణాలు సల్లగా ఉన్నంతకాలం మనకెందుకు మావా బిడ్డలు. నువ్వుసారాతో కడుపు నింపుకుంటే నాను మంచినీళ్ళతో నింపుకుంటా. దాన్నేటిపోసిపెంచాలమావా" కటువుగాఅంది ముత్యాలు.

"అంత నిష్టూరంగా మాట్లాడకే ముత్యాలు. నిజంగా ఇయ్యాలనించి నేనా సారాయి దుకాణం జోలికే పోనే. నమ్మవే ముత్యాలు. నీ మీద అన.

"నిజమేనేటి మావా" నీతోదే ముత్యాలూ! నన్ను నమ్ము. నేను తాగుడు మానేస్తాను. మనకుపుట్టబోయే బిడ్డను రాణీలాగా చూసుకుందాం." ముత్యాలు ముఖంలో చిరునవ్వ చోటుచేసుకుంది. తను ముత్యాలు కిచ్చిన మాట ఎప్పటికీ తప్పకూడదని మరోసారి గట్టిగా నిశ్చయించుకున్నాడు రత్తయ్య.

★


# ఎప్పుడైనా, ఎక్కడైనా విన్నారా!

## ఒక్క కాలేజి నుండి 895 మంది డాక్టర్లా !!

| | | | |
|---|---|---|---|
| 1970–44. | 1971–46. | 1972–115. | 1973–135. |
| 1974–126. | 1975–133. | 1976–135. | 1977–161. |

ఒక్క 1977లో సీట్లు పొందిన 161 మంది నంబర్లు చూడండి :

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| 10004 | 10005 | 10022 | 10072 | 10127 | 10154 | 10184 | 10168 | 10199 |
| 10207 | 10221 | 10237 | 10290 | 10359 | 10379 | 10561 | 10562 | 10682 |
| 10684 | 10688 | 10695 | 10811 | 11133 | 11267 | 12026 | 12027 | 12047 |
| 12072 | 12116 | 12318 | 12409 | 12428 | 12443 | 12446 | 12683 | 12834 |
| 12913 | 12985 | 14023 | 14054 | 15378 | 15568 | 15586 | 15589 | 16254 |
| 16525 | 16557 | 16666 | 16804 | 19066 | 19299 | 19807 | 21280 | 21364 |
| 21369 | 21444 | 21604 | 21660 | 21665 | 21688 | 21696 | 23034 | 23040 |
| 23067 | 23113 | 23129 | 23167 | 23186 | 23224 | 23241 | 23265 | 23266 |
| 23267 | 23283 | 23316 | 23319 | 23328 | 23415 | 23434 | 23443 | 23460 |
| 23484 | 23654 | 23833 | 23847 | 23867 | 23874 | 23922 | 23992 | 26004 |
| 26008 | 26036 | 26086 | 26093 | 26106 | 26134 | 26139 | 26162 | 26184 |
| 26202 | 26210 | 26218 | 26229 | 26240 | 26272 | 26323 | 26327 | 26329 |
| 26331 | 26345 | 26359 | 26363 | 26379 | 26414 | 26473 | 26509 | 26522 |
| 26526 | 26578 | 26581 | 26587 | 26602 | 26609 | 26642 | 26681 | 26763 |
| 26770 | 26793 | 26815 | 26871 | 26876 | 26947 | 26965 | 27067 | 27103 |
| 27186 | 27187 | 27194 | 27241 | 27250 | 27280 | 27327 | 27368 | 27411 |
| 27413 | 27418 | 27609 | 27624 | 27665 | 27670 | 27800 | 28019 | 28060 |
| 28093 | 28112 | 28352 | 30127 | 30140 | 30163 | 30406 | 30558 | |

మెడికల్, ఇంజనీరింగ్ నాగార్జున జూనియర్ కాలేజి

ఎంట్రన్సు పరీక్షలకు అడ్మిషన్సు

## ఏప్రిల్ 30 నుండి

బాలికలకు మాత్రమే హాస్టలు వసతి గలదు.

వివరాలకు :

# రవి కళాశాల

బ్రాడీపేట,
గుంటూరు.

సి.వి.యన్. ధన్ M.A., డైరెక్టర్

C. ఝాన్సీలక్ష్మి M.A.M.Ed., ప్రిన్సిపాల్

ఫోన్సు : 20917. 21545. 21192. 24465. 24663.

N. B. :—వ్యవధి లేనందున సైన్సు టాలెంట్ పరీక్షకు శిక్షణలేదు.